www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 21, ఏప్రిల్ 2025 పేజీలు: 04

# విస్తరణకు అడుగులు

- వనపర్తిలో త్వరలోనే అసంపూర్తి రోడ్ల వెడల్పునకు ముహూర్తం ఖరారు
- మూడు రోజుల క్రితం అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



*వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్/జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి)*

వనపర్తి జిల్లా కేంద్రంలో అసంపూర్తి రోడ్ల విస్తరణకు అడుగులు పడునున్నాయి. మిగిలిపోయిన విస్తరణ పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు సంబంధిత అధికారులతో మూడు రోజుల క్రితం సమీక్షించారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లా కేంద్రంలో పలు రోడ్లు 70శాతం మేర పూర్తి చేశారు. మిగిలిన రోడ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అలాగే ఉండటంతో మిగిలిన రోడ్లు విస్తరణకు నోచుకోలేదు. ఈ మేరకు పలు దఫాలుగా ఎమ్మెల్యే మేఘారెడ్డి పకడ్బందీ, పటిష్ట ప్రణాళికతో రహదారులను విస్తరించాలని భావిస్తూ వస్తున్నారు. ఇందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలు ప్రభుత్వ పరంగా అనుసరించాల్సిన తీరుతెన్నులపై ఓ అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో..



# చాయ్ బ్రేక్..

- సాదాసీదాగా టీ స్టాల్‌కు ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 20:

ఎలాంటి హంగు, ఆర్భాటం, అధికారం లేకుండానే ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజలతో మమేకమవుతున్నారు. ఎప్పుడూ ఉన్నతాధికారులు, అధికార హోదాలే కాకుండా సామాన్య ప్రజలు కలియ తిరిగే ప్రాంతాల్లో తిరుగుతున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం జిల్లా కేంద్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం ఎలాంటి ఆర్భాటం లేకుండానే రాజీవ్ చౌక్ లో ఉన్న వెంకన్న టీ స్టాల్‌లో సాదాసీదాగా సామాన్య వ్యక్తిలా కూర్చుని టీ తాగుతూ చాయ్ ప్రియులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. ఒక ఎమ్మెల్యేగా ఎప్పుడూ బిజీగా ఉండే ఆయన సామాన్యుల చెంతకు చేరి వారిలో కలిసి చాయ్ తాగుతూ కలివిడిగా తిరగడంతో ఎమ్మెల్యే రూటే సపరేట్ అంటూ స్థానికులు చర్చించుకోవడం గమనార్హం.

# అభివృద్ధికి నోచుకోని మూర్ఖులు.. ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతారు..

- గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని స్టేషన్‌ఘనపూర్
- ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 20:

నాపై ఉంచిన నమ్మకానికి, విశ్వాసానికి తగ్గట్లుగా పనిచేస్తా, అభివృద్ధి నోచుకొని మూర్ఖులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి నోచుకోని స్టేషన్ ఘనపూర్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని ఎంపీ కడియం కావ్య ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగోలుగా సంపాదించిన వారు ఈరోజు దొంగ మాటలు మాట్లాడుతున్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో 500 బోనస్, సన్న బియ్యం ఎందుకు ఇవ్వడం లేదు అన్నారు. ఈరోజు కొత్తపల్లిలో 15కోట్లతో బీటి రోడ్డుకు శంకుస్థాపన చేసుకున్నాం. ఘనత ఈ ప్రభుత్వానిదే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు నాపై ఉంచిన నమ్మకానికి, విశ్వాసానికి

మిగతా 2లో..



# విస్తరణకు అడుగులు

(మొదటిపేజీ తరువాయి..)

ఈ నెలాఖరు వరకు లేదా మే మొదటి వారంలో రహదారులను విస్తరించేందుకు చర్యలు చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కూడా ఇటీవల ఆర్అండ్‌బి, రెవెన్యూ, మునిసిపల్ అధికారులతో సమీక్షించి రోడ్ల విస్తరణ పనులకు వెంటనే ముహూర్తం ఖరారు చేయాలని ఆదేశించారు.

## విస్తరణపై పట్టుదలగా ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తిలో రహదారుల విస్తరణ ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల రోడ్, పానగల్ రోడ్లను విస్తరించాలని దాదాపుగా నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. విస్తరణలో నష్టపోయే వారికి విలువైన ఇంటి స్థలాలు, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, మిగిలిపోయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించే అవకాశాలు ఉన్నట్లు వెల్లడవుతోంది. పానగల్ రోడ్డులో విస్తరణకు అడ్డుగా కేవలం 10 ఇండ్లలోపే ఉండడంతో ఆ ప్రాంతంలో విస్తరణను స్థానిక నాయకత్వం సహకారంతో అలవోకగా మొదలుపెట్టనున్నారు. పాలిటెక్నిక్ రోడ్డులో పెద్దపెద్ద షాపులు ఉండటంతో వారిలో కొంత



మంది నష్టపరిహారం కావాలని న్యాయస్థానాలను ఆశ్రయించడంతో వారందరినీ పెద్ద మనసు చేసుకునేలా ఒప్పించేందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి సన్నద్ధం అవుతున్నారు. ఇందులో భాగంగానే ఈ మధ్యకాలంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆర్యవైశ్యులతో విస్తరణకు సహకరించాలని ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. కొన్ని దుకాణాలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి లేకపోవడంతో వాటి తొలగింపులో సాధ్యమైనంత వరకు సామరస్య ధోరణిలో వెళ్లాలని లేదంటే అధికార యంత్రాంగం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

## విస్తరణపై ఎమ్మెల్యే స్పందన


రోడ్ల విస్తరణపై ఎమ్మెల్యే మేఘారెడ్డి త్వరలో పనులు చేపడతామని, ప్రజా ఆమోదానికి అనుగుణంగా ముందుకు సాగుతామని ఫోకస్ న్యూస్ ప్రతినిధికి చెప్పారు. రోడ్ల విస్తరణలో భాగంగా గతంలోనే కొన్ని ఆలయాలు, దర్గాలను తొలగించి అనువైన స్థలాల్లో పునః ప్రతిష్టలు కూడా ఇటీవలే అయ్యాయని రోడ్ల విస్తరణకు అడ్డుగా మరెక్కడైనా ఆలయాలు ఉన్న వాటిని కచ్చితంగా తొలగించి పునః ప్రతిష్టకు సహకరిస్తామన్నారు. ఇప్పటివరకు తొలగించిన ఆలయాలు, దర్గాలకు ఏ పద్ధతి అనుసరించారో అదే పద్ధతిని అనుసరిస్తామన్నారు.



## సీఎంపై అనుచిత వ్యాఖ్యలు

- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఎన్ఎస్‌యుఐ

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)- ఏప్రిల్ 20: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సోషల్ మీడియా ద్వారా అనుచిత వాక్యాలు చేసిన వారిపై పట్టణ చర్యలు తీసుకోవాలని అచ్చంపేట పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ రమేష్‌కు ఫిర్యాదు చేసిన ఎన్ఎస్ఈవై జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అదేవిధంగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడం జరిగిందని అదేవిధంగా అనుచిత వేక్యాలు చేసిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ అచ్చంపేట అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ వెంకటేష్ అచ్చంపేట మండల అధ్యక్షులు అంజి యాదవ్ తిరుపతి గణేష్ తదితరులు పాల్గొనడం జరిగినది.







# అభివృద్ధికి నోచుకోని మూర్ఖులు.. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారు

(మొదటిపేజీ తరువాయి..)

అనుగుణంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నాకున్న ఏకైక లక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో జాతీయ రహదారి నుండి మల్లన్న గండి వయా కొత్తపల్లి, తాటికొండ జిట్టేగూడెం వరకు 15కోట్లతో రోడ్డు వెడల్పు బీటి రోడ్డు నిర్మాణానికి గత నెల 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చెయగా నేడు ఆ శిలాఫలకాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. కొత్తపల్లి గ్రామ ప్రజలకు వారం రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం శంకుస్థాపన చేసిన రోడ్డు గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసినవేనని మళ్ళీ నేను ఎమ్మెల్యే అయ్యాకనే రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. అలాగే గోవర్ధనగిరి నుండి చిల్పూర్ వరకు గల రోడ్డు అభివృద్ధికి కూడా త్వరలోనే నిధులు మంజూరు అవుతాయాని అన్నారు. కొత్తపల్లి గ్రామ మహిళల తరపున మహిళా భవనాన్ని మంజూరు చేయాలి అలాగే గ్రామంలో రెండు హైమస్ లైట్లకు నిధులు కేటాయించాలని ఎంపీ కడియం కావ్యను కోరారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులపై కొంతమంది మూర్ఖులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబందించిన నిధులు వాటి జీవోలు, అవి వచ్చిన తేదీలతో సహా మీడియా ముందు, ప్రజల ముందు ఉంచానని అయినా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మోసం చేసి బతికే వాళ్ళు, అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయలు సంపాదించేవారు, వందల ఎకరాల భూములను కబ్జా చేసేవారు దొంగ మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎందుకు సన్నాలకు 500బోనస్, రేషన్ షాప్‌లలో ఉచిత సన్న బియ్యం పంపిణీ, దేశవ్యాప్తంగా రుణ మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. ఎందుకంటే బీజేపీకి పేద ప్రజల పట్ల ప్రేమ లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన అప్పులకు వాయిదాలు చెల్లిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను గౌరవ ముఖ్యమంత్రి రెడ్డి నెరవేరుస్తున్నార తెలిపారు. గత 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ తప్పు చేయలేదని, అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. ఇక ముందు చేయాల్సిన అవసరం కూడా నాకు లేదని, ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలు తల ఎత్తుకొని మా ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని చెప్పుకునే విధంగానే నా పని తీరు ఉంటుందని వెల్లడించారు. వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. తన ఎంపీ లాడ్స్ నుండి మహిళ కమ్యూనిటీ భవనంతో పాటు హైమాస్ లైట్లకు మంజూరు ఇస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని ఎంపీ అన్నారు. గత పదేళ్లలో స్టేషన్ ఘనపూర్ అభివృద్ధిని భ్రష్టు పట్టించి, ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన నాయకుడు ఇప్పుడు నిద్ర లేచి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. గత పాలకుల కారణంగా 20 ఏళ్ల వెనక్కి వెళ్లిన స్టేషన్ ఘనపూర్ అభివృద్ధిని ఇప్పుడు గౌరవ శాసనసభ్యులు కడియం శ్రీహరి నాయకత్వంలో వేగంగా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా 800 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నమని తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయమని ఎంపీ కావ్య స్పష్టం చేశారు. ఇప్పటికే మామునూరు ఎయిర్పోర్ట్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఔటర్, ఇన్నర్ రింగ్ రోడ్లతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వారం రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాబోతున్నాయని పేర్కొన్నారు. వారి గృహప్రవేశానికి కూడా తప్పక వస్తానని అన్నారు. అన్ని రంగాల్లో అనుభవం ఉన్న నాయకుడు కడియం శ్రీహరి అని వారి నాయకత్వంలో స్టేషన్ ఘనపురం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేసారు. ఈరోజు లైబ్రరీని ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమన్నారు. విద్య ద్వారానే పేదరికం నిర్మూలించబడుతుందని ఎంపీ కావ్య తెలిపారు. విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి బంగారు భవిష్యత్తు బాటలు వేసుకోవాలని సూచించారు. మహిళలు సైతం సమయం దొరికినప్పుడల్లా గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదివి చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుడోజు రాంబాబు, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మండల నాయకులు, గ్రామ నాయకులు, మహిళలు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మమతా బెనర్జీ దిష్టిబొమ్మ దగ్ధం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఆదివారం వనపర్తి పట్టణంలోని శివాజీ చౌరస్తా దగ్గర హిందూ వాహిని పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కో కన్వీనర్ మూర్తి మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాల్లో ప్రభుత్వాలు ప్రజల మధ్య ఐక్యతను తెస్తుంటే భారతదేశంలో కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు రాజకీయ స్వలాభం కోసం ఓటు బ్యాంకు కోసం హిందువులను చంపిస్తూ అణచివేతకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ చట్టంపై అవగాహన కల్పించాల్సిన మంత్రులే మరణకాండ హోమానికి దారితీస్తున్నారని ఆరోపించారు. మమతా బెనర్జీ పశ్చిమబెంగాల్ రాష్ట్రాన్ని ఇస్లాం రాజ్యాంగ మార్చే కుట్ర పన్నుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. హిందువులపై జరుగుతున్న దాడులను హిందూ వాహిని తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ నంద కో కన్వీనర్ వెంకటేష్, అఖిలాష్, వినయ్, అర్జున్, కార్తి, సాయి, మని, సంతోష్, భార్గవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.ం



# తడిసిన ధాన్యాన్ని కొంటాం

**-అన్నదాతలు అధైర్య పడొద్దు**

**-ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి,ఖిల్లా గణపురం మండలాల్లోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. కల్లాలలో ఉన్న ధాన్యంతో పాటు కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్ద కావడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తడిసిన ధాన్యంపై రైతులు ఆందోళన చెందుతున్నారన్న సమాచారాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డికి తెలపడంతో ఆయన వెంటనే స్పందిస్తూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నదాతలు అధైర్య పడాల్సిన అవసరం లేదంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్యే స్పందన పై రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు.



# ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థిక సాయం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 20:

ఉపాధ్యాయుల సంక్షేమానికి పీఆర్టీయూ (టీఎస్) అండగా ఉంటుందని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గంగిశెట్టి రమేష్ అన్నారు. మండలంలోని గంట్లకుంట ప్రాథమికోన్నత పాఠశాల్లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తూ బిక్షపతి ఇటీవల మృతి చెందారు. పీఆర్టీయూ ఉపాధ్యాయ సంక్షేమ నిధి నుంచి రూ.1 కోటి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం జిల్లా కేంద్రంలోఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు. పీఆర్టీయూ ఉపాధ్యాయుల సమస్యల సాధనకు కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బద్రీనారాయణ, సతీష్ రెడ్డి, నాయకులు వెలిదే సురేష్, యాకుబ్ పాషా, విద్యాసాగర్, సమ్మయ్యలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చీర్ల జనార్దన్ సాగర్

**-నియామక పత్రం అందజేసిన చిన్నారెడ్డి, రాజేంద్రప్రసాద్ యాదవ్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా చీర్ల జనార్దన్ సాగర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ల చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పార్టీ కోసం శ్రమించిన జనార్దన్ సాగర్ సేవలను కాంగ్రెస్ పార్టీ మరింత వినియోగించుకోనున్నట్లు వారు తెలిపారు. 20 సంవత్సరాల నుండి మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసపురం గ్రామ ఉపసర్పంచుగా అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా పనిచేస్తూ పార్టీకి విధేయుడుగా పనిచేశాడని వారు కొనియాడారు. అనంతరం జనార్దన్ సాగర్ మాట్లాడుతూ తనకు జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి రావడంలో చిన్నన్నతో పాటు జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ ఇతర పార్టీ పెద్దల మద్దతు ఎంతో ఉందని అన్నారు. తన నియామకానికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షులు గోవింద దాసరాజు భాస్కర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు మద్దిలేటి మహేష్ గౌడ్ రామరాజు కురుమూర్తి రామచంద్ర పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి పరామర్శ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి పట్టణంలో వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే మేఘారెడ్డి పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. బ్రహ్మంగారి వీధికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ జానంపేట లక్ష్మణ్ సతీమణి రాజేశ్వరి అనారోగ్యంతో మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి మృతురాలి పార్థీవదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అలాగే 21 వ వార్డుకు చెందిన ఈరపోగు శాంతమ్మ భౌతికకాయంపై పుష్ప గుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, మధుసూదన్ గౌడ్, రవి యాదవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:



బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి 200వ వరము పూలమాల అలంకార కార్యక్రమం నాచారం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పుల నర్సింగ్ రావు, ఏర్పుల చిన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడల మల్లికార్జున గౌడ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శ్రీహరి, శ్రీరాములు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, బండారి రఘు, రాజు, రమేష్, రాకేష్, హరీష్, బి రాకేష్, రెబల్ రాజు, జగదీష్, సురేష్, పరశురాం, స్వామి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికులారా ఏకంకండి

## మేడే ను జయప్రదం చేయండి

## సిపిఎం పార్టీ పట్టణం కార్యదర్శి బానోతు సీతారాం నాయక్

## సిపిఎం పార్టీ కార్యదర్శి రావుల రాజు



మహబూబాబాద్ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 21

ప్రపంచ కార్మికులారా ఏకంకండి 1నా జరగబోయే మేడను జయప్రదం చేద్దాం అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ ఏరియా కమిటీ కార్యదర్శి రావుల రాజు అన్నారు. ఆదివారం మహబూబాద్ కేంద్రంలోని జామాండ్ల పల్లి మే 1నా జరిగే ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే ను ప్రతిఒక్కరు. కుటుంబ సమేతంగా జన జాతరల ఎర్ర సారీ ఎర్ర షర్ట్ ఎర్ర జండా లతో పట్టణంలో ఎర్ర కావత్తుతో ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ సామ్రాజ్యవధాని వ్యతిరేకంగా 18గంటల పని దినాన్ని 8గంటలకు కుదించాలని కోరుతూ, అమెరికా లోని చికాగో నగరం లో కార్మికులు కార్మికులు లక్షలది మంది నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తుండగా, సామ్రాజ్యవదులు పెట్టబడు దారులు పోలీస్ సైన్యంతో కార్మికులపైన కాల్పులు జరుపగా, వేలాది మంది కార్మికులు చనిపోతారు. వాళ్ళ రక్తంలోనుండి పుట్టినదే ఎర్ర జండా ప్రపంచం వ్యాపితంగా వారి పోరాట స్ఫూర్తితో మే 1నా మేడే ను జరుపుకుంటారని అన్నారు. మే 1నా మహబూబాబాద్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే మేడే కార్యక్రమన్ని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం పార్టీ సభ్యులు సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు.



# గణిత విపంచి' బిరుదు ప్రధానం

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 20:

గణిత శాస్త్రంలో విశేష కృషి చేసి విద్యార్థులకు సులభంగా రీతిలో బోధన చేపట్టినందుకుగాను మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన డాక్టర్ అడ్లూరి నర్సింహామూర్తిని సన్మానించారు.

ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నర్సింహామూర్తిని గణిత విపంచి బిరుదు ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్, డాక్టర్ రాజేందర్ రెడ్డి, తమ్మర లక్ష్మీనర్సింహారావు, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ముప్పు





పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 20

వారంతా ఓ గిరిజన చిన్నారులు. అభం శుభం తెలియని స్వచ్ఛమైన పిల్లలు. నిరంతరం ఆడుతూ.. తుళ్లుతూ గడిపే పిల్లలకు కంటికి కనిపించని విద్యుత్తో ప్రమాదం పొంచి ఉందని తెలియక ఆనందమే హద్దుగా సరదాగా ఆడుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని టీక్యాతండలో కొన్నేళ్లుగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదంగా ఉంది. జనావాసాల మధ్యన ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ రక్షణ కవచం ఏర్పాటు చేసిన ప్రమద భరితంగా మారింది. రక్షణ కవచాన్ని పట్టుకొని చుట్టు ప్రక్కల పిల్లలు ఆటలు ఆడుకుంటున్నారు. ఇక్కడ ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదం జరిగే అవకాశం ఉంది. దీని పక్క నుంచి సీసీ రోడ్డు ఉండడంతో దారిగుండా మనషులతో పాటు పశువులు, ఎడ్లబండ్లను తమ వ్యవసాయ పనుల నిమిత్తం తోలుకపోతు వస్తుంటారు. ఈ క్రమంలో ట్రాన్సార్మర్కు ఏర్పాటు కంచెకు షార్ట్ సర్క్యూట్ ఐతే అంతే సంగతులు అన్నట్లు ఉందని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే సీసీ రోడ్డ మధ్యలో విద్యుత్ స్తంభం ఉంది. ట్రాన్సార్మర్తో పాటు విద్యుత్ స్తంభంను తొలగించి అలాగే సీసీ రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఉంది. ట్రాన్సార్మర్తో పాటు విద్యుత్ స్తంభంను తొలగించి పక్కకు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. వేసవి కాలం కావడంతో ఆకస్మత్తుగా మంటలంటుకోవడం, పేలిపోవడం జరుగుతుంటాయి. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదం జరుగకముందే ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ స్తంభాన్ని తొలగించి పరోక చోటుకు మార్చాలని తండా వాసులు కోరుతున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఎన్ ఎస్ యు ఐ

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఏప్రిల్ 20



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై సోషల్ మీడియా ద్వారా అనుచిత వాక్యాలు చేసిన వారిపై పట్టణ చర్యలు తీసుకోవాలని అచ్చంపేట పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ కు ఫిర్యాదు చేసిన ఎన్ఎస్ఈవై జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అదేవిధంగా నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయడం జరిగిందని అదేవిధంగా అనుచిత వేక్యాలు చేసిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ అచ్చంపేట అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ వెంకటేష్ అచ్చంపేట మండల అధ్యక్షులు అంజి యాదవ్ తిరుపతి గణేష్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 20:

బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలపై కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ఈ నెల 24 జిల్లా కేంద్రంలో జరుగు సదస్సును జయప్రదం



చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు హెూమ బిక్షపతి అన్నారు. ఏఐటీసీ, సీఐటీయూ, టీయూసీఐ జాయింట్ సమావేశాన్ని ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో విశ్రాంతి భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ సర్కార్ కార్మిక చట్టాలను సవరించి కార్పోరేట్ కంపెనీలలకు అనుగుణంగా తమ విధానాలను రూపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు శ్రీను, లక్ష్మణ్, పుల్లయ్య, వెంకన్న, ప్రభాకర్ లు పాల్గొన్నారు.